# విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

గురువారం 5, డిసెంబరు -2024 4 పేజీలు


## సోమిరెడ్డి చొరవతో చెరువు అభివృద్ధి పనులు

**విశాలాంధ్ర-మనుబోలు:**సర్వేపల్లి శాసనసభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చొరవతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చురుగ్గాసాగుతున్నాయి. చెరువులు, సాగునీటి కాలువల అభివృద్ధి పనులను చేపడుతూ రైతులకు అండగా నిలుస్తున్న అపర భగీరధుడు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి. మండలంలోని కొలనుకుదురు చెరువు తూము దెబ్బతినడంతో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో సోమిరెడ్డి చొరవతో, టిడిపి సర్వేపల్లి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచనల మేరకు యుద్ధ ప్రాతిపదికన 500 బస్తాలను తూముకు అడ్డుగా వేసి చెరువు పతిష్టతకు చర్యలు చేపట్టారు. కసిరెడ్డి సునీల్ రెడ్డి, బత్తల సునీల్ కుమార్ రెడ్డి, పోతిరెడ్డి నిఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యం- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని బెజవాడ గోపాల్ రెడ్డి నగర్ లో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సచివాలయం ప్రారంభోత్సం చేశారు. బుచ్చినగరపంచాయతీకి సంబంధించిన జెసిబి, ఫాగింగ్ మిషన్ ప్రారంభించారు.అనంతరం నగర పంచాయతీలో పనిచేసే 117 మంది పారిశుధ్య కార్మికులకు యూనిఫామ్స్‌తో పాటు శానిటేషన్ హెల్త్ కిట్ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తమ ఆరోగ్యాలను పణంగా మన ఆరోగ్యాన్ని పరిరక్షించే పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యమన్నారు. నిత్యం అపరిశుభ్ర వాతావరణంలో పని చేసే పారిశుధ్య కార్మికులు తమ ఆరోగ్య పరిరక్షణలో శ్రద్ధ తీసుకోవాలనికోరారు. దుర్వాసన భరిస్తూ మనం వీధుల్లో పడేసే చెత్తా చెదారమంతా ఎత్తి ఊరికి దూరంగా పారేసే పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వ పరంగా పారిశుధ్య కార్మికులకు అందాల్సిన సౌకర్యాల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని శానిటేషన్ వర్కర్స్ సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు

2

## మత్స్యకారుల సంక్షేమానికి కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి.?

### పార్లమెంట్‌లో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సూటి ప్రశ్న

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమానికి కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వివరించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. లోక్‌సభలో ఆయన ఈ మేరకు మత్స్యకారుల సంక్షేమానికి సంబంధించి పలు ప్రశ్నలు వేశారు. ఆంధ్రప్రదేశ్‌లో మత్స్యకారుల నైపుణ్యాభివృద్ధికి, శిక్షణ అందించడానికి ప్రభుత్వం ఏదైనా పథకాలను అమలు చేస్తుందా అని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్లో బీమా ప్రయోజనాలను పొందిన మత్స్యకారుల వివరాలు తెలియజేయాలన్నారు. వారి కోసం అమలు చేస్తున్న ప్రాజెక్టులపై వివరాలు ఆరా తీశారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర ఫిషరీస్, పశుసంవర్థకం, పాడి పరిశ్రమల శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన వివరాల ప్రకారం రాష్ట్రంలో 15, 46,004 మంది, నెల్లూరు జిల్లాలో 1,81222 మంది మత్స్యకారులు ఉన్నారన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద నైపుణ్యాభివృద్ధి, శిక్షణలు, అవగాహన పెంపొందించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అలాగే మత్స్యకారులు, మత్స్య కార్మికులు, చేపల విక్రేతలు, వ్యవస్థాపకులు, అధికారులు, మత్స్య సహకార సంఘాలు, సభ్యులకు ప్రత్యేక ఎక్స్ పోజర్ సందర్శనల ద్వారా ప్రత్యేక దృష్టి పెడుతుందన్నారు. ఫిషరీస్ శాఖ, ఫిషరీస్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ పి యంయంయస్ వై స్కీమ్ క్రింద మత్స్యకారులు, చేపల పెంపకం దారులకు ప్రమాద బీమా కవరేజీని అందిస్తుందని, ఇందులో బీమా ప్రీమియం మొత్తాన్ని కేంద్ర, రాష్ట్రాలు భరిస్తాయన్నారు. లబ్దిదారుని నుంచి ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. దీని కింద మరణం లేదా శాశ్వత వైకల్యం ఏర్పడితే రూ.5,00000, పాక్షిక వైకల్యం ఏర్పడితే రూ.2, 50000 అందుతాయన్నారు. ఒకవేళ ప్రమాదం జరిగి ఆసుపత్రిలో చేరితే ఖర్చుల కింద రూ. 25000 అందజేస్తున్నామని చెప్పారు.2021-22 నుండి 2023-24 వరకు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2024-25) కోటి 32 లక్షల మంది లబ్ధిపొందారన్నారు. ఇక గ్రూప్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ స్కీమ్‌లో చేరేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుముఖంగా లేదన్నారు.ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ఫ్లాగ్ షిప్ పథకం కింద వివిధ

2

## నియోజకవర్గ అభివృద్ధి కాకర్ల ధ్యేయం :మన్నేటి

**విశాలాంధ్ర-ఉదయగిరి :** నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ పనిచేస్తున్నారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మన్నేటి వెంకట రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆనకట్ట అభివృద్ధి పనులు పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆనకట్ట సుందరీ కరణ పనులు పట్టణానికి తలమానికం అన్నారు. ఎమ్మెల్యే చొరవతో ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులు వేగంగా సాగుతున్నాయని దీంతో పట్టణానికి అల్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని, అలాగే ఇతర రాష్ట్రాలలో ఎలాగైతే ట్యాంక్ బండ్లు నిర్మించారో, పట్టణంలోని ట్యాంక్ బండ్ ను మరో ఐలాండ్ లాగా నిర్మిస్తే బాగుంటుందని అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. మన నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే సత్తా మన ఎమ్మెల్యేకు ఉందని అన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి టిడిపి నాయకులు తో పాటు ప్రతిపక్ష నాయకులు కూడా ప్రశంశలు జల్లు కురిపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామయ్య, లక్ష్మయ్య, గంగాధర్, సురేష్, నారాయణ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మెడికవర్ ఆసుపత్రికి రూ.61.62 లక్షలు జరిమానా-వినియోగదారుల కోర్టుతీర్పు

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** నిర్లక్ష్యంగా శస్త్ర చికిత్స చేసి బాధితుడి కంటి చూపు కోల్పోవడానికి కారణమైన నాటి సింహపురి హాస్పిటల్, నేటిమెడికవర్ హాస్పిటల్ యాజమాన్యానికి 61.62 లక్షలు జరిమానా విధిస్తూ బుధవారం ఉమ్మడి నెల్లూరు జిల్లా వినియోగదారుల కోర్టు న్యాయమూర్తి జింకా రెడ్డి శేఖర్ తీర్పుఇచ్చారు.వివరాల్లోకి వెళితే తిరుపతి జిల్లా సూళ్లూరుపేటకు చెందిన చెవూరు సురేష్ బాబు వృత్తిరీత్యా పంచాయతీ కార్యదర్శి. 2017 మే లో ఆసుపత్రిలో చికిత్స కోసం చేరగాఅతడిని పరీక్షించినఓ వైద్యుడు సైనసైటిస్ శస్త్ర చికిత్స చేసుకోవాలని సూచించగామే11న సెప్టో ప్లాస్టీ,మినీ ఎఫ్ఈఎస్ఎస్ శస్త్ర చికిత్స చేయించుకున్నాడు.మే 12న ఎడమ కంటికి వాపువచ్చి ఎడమకంటిచూపు కోల్పోయాడు. తలకు సంబంధించిన పలు సమస్యలు కూడా తలెత్తాయి. అనంతరం చెన్నై అపోలో, బ్రెయిన్‌అండ్ స్పైన్ ఆసుపత్రుల్లో లెఫ్ట్ ఫ్రంటో-టెంపోరల్ క్రానియోటమీ, రాడికల్ ఎక్సిషన్, బయోప్సీ శస్త్ర చికిత్సలు చేసుకున్నాడు. దీంతో బాధితుడు వినియోగదారులకోర్టును ఆశ్రయించాడు.ఆధారాలనుపరిశీలించిన న్యాయమూర్తి రెడ్డి శేఖర్ సైనసైటిస్ ఆపరేషన్ అప్పుడు మెడికవర్ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం వల్లనే బాధితుడు పూర్తిగా కంటి చూపు కోల్పోయాడని, పలు సమస్యలు వచ్చాయని నిర్ధారించాడు. బాధితుడు మెడికవర్, అపోలో, బ్రెయిన్ అండ్ స్పైన్ ఆసుపత్రుల్లో శస్త్ర చికిత్సలు,మందులు, ఇతం ఖర్చులకుగానూ21,62,752లు చెల్లించినట్లు బిల్లులు సమర్పించాడు. దీంతో ఖర్చు పెట్టిన రూ. 21,62,752లు, శారీరక, మానసిక వేదన ఇతర డామేజస్కు గాను బాధితుడికి 40లక్షలు మొత్తం61,62,752లు నష్ట పరిహారం చెల్లించాలని బుధవారం నెల్లూరు మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యాన్ని ఉమ్మడి నెల్లూరు జిల్లావినియోగదారులకోర్టు న్యాయమూర్తి జింకా రెడ్డి శేఖర్‌ఆదేశిస్తూ తీర్పు ఇచ్చారు. 45 రోజుల్లో పరిహారం చెల్లించకపోతే తీర్పు వెలువడిన తేదీనుంచి 9 శాతం వడ్డీతో మొత్తాన్ని చెల్లించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.తీర్పు కార్యక్రమంలో సభ్యురాలు బాలసుధ పాల్గొన్నారు.

## పరిశ్రమల కోసం భూసేకరణ క్రింద ఎకరాకు రూ.35 లక్షలివ్వాలి

### రావూరు గ్రామసభలో రైతుల డిమాండ్

**విశాలాంధ-గుడ్లూరు :**రామాయపట్నం పోర్టుకు అనుబంధంగా, పరిశ్రమల కోసం తీసుకుంటున్న మా భూములకు ఎకరాకు 35 లక్షలు ఇవ్వాలని, రావూరులో జరిగిన గ్రామసభలో రైతులు డిమాండ్ చేశారు. భూ సేకరణ పునరావాసం, పున: స్థాపన పథకం గ్రామసభ బుధవారం రావూరు గ్రామంలో, గ్రామ సర్పంచ్ గొల్లపోలు సుబ్బరామయ్య అధ్యక్షతన జరిగింది. గ్రామ సభలో గుడ్లూరు తహసిల్దార్ జి స్వర్ణ పాల్గొని, భూములు తీసుకోవడం గల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా రావూరు మాట్లాడుతూ మాకు ఎకరాకు 35 లక్షలు ఇవ్వాలని, భూములు కోల్పోయినందున, మేము వలస కూలీలుగా మారిపోతామని, అందువలన మా భూములతో పాటు మా ఇళ్ళను కూడా తీసుకొని మాకు న్యాయం చేయాలని తాసిల్దార్‌ను కోరారు. 6 కోట్లతో రైల్వే ట్రాక్ అండర్ వేవ్ వేశారని కానీ అందులో ఎనిమిది అడుగులు నీళ్లు చేరి, ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా తయారైందని దీనిని వెంటనే పరిష్కారం చేయాలని వాళ్ళు డిమాండ్ చేశారు. పట్టా భూములతో పాటు సమానంగా అసైన్మెంట్ భూములు చెరువు భూములు కూడా నష్టపరం చెల్లించాలని భూములు కోల్పోతున్న మాకు ఉపాధి కల్పించాలని వారు కోరారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, 2013 భూ సేకరణ చట్టం సమర్థవంతంగా అమలు చేయడంలో, భూసేకరణ అధికారి విఫలం చెందారని, నిర్వాసితులకు నష్టం చేస్తూ, పోర్టు యాజమాన్యానికి మేలు చేసే పద్ధతుల్లో స్పెషల్ కలెక్టర్ పనిచేయడం సరైనది కాదని అన్నారు. కొంతమంది రైతులను చేరదీసి, అసైన్మెంట్ భూములు కూడా డబ్బులు వేస్తూ, వారిని ఎరగా చూపి, రైతుల పట్టా భూములు సేకరణ కోసం ప్రయత్నించడం, మోసం చేయడమేనని ఆయన అన్నారు. ఒక ఎకరాకు బయట వారికి ఇళ్ల స్థలాల కోసం 50 లక్షలకు కొనుగోలు చేసి, వ్యవసాయ భూములకు 16 లక్షల 36వేల 307 రూపాయలు, సంబంధం లేకుండా ధర నిర్ణయించడం ఎంతవరకు సమంజసమని ఆయన అధికారులను ప్రశ్నించారు. పరిశ్రమల కోసం, భూములతో పాటు, తీసుకొని, ఎకరాకు 35 లక్షల పరిహారం ఇచ్చి, రావూరు సాలిపేట రైతులను ఆదుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గుడ్లూరు తాసిల్దార్, జి స్వర్ణ మాట్లాడుతూ మీ సమస్యలను అర్జీల రూపంలో ఇవ్వండి, నేను పై అధికారులకు పంపించి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో కేశవులు, గ్రామ రైతులు, పోలుబోయిన శ్రీనివాసులు, గొల్లపోలు హరికృష్ణ, బాలి బోయిన వెంకట్రావు, మిరియం మురళి, బండారు రామారావు, చాపల శ్రీనివాసులు, అలహరి సుధాకర్, చేవూరి సిపిఎం నేత నూతలపాటి వెంకటేశ్వర్లు, గుడ్లూరు సిపిఎం నేత కొట్టే వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి.?

(మొదటి పేజీ తరువాయి)
రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం అమలుకు 2020-21 నుండి 2024-25 వరకు రూ.3490 కోట్ల ఆర్థిక కేటాయింపు జరిగిందన్నారు. ఇందులో ఫిషింగ్ హార్బర్ల ఆధునికీకరణ, ఫిషింగ్ హార్బర్ నిర్వహణ డ్రెడ్జింగ్, ఫిషింగ్ హార్బర్, ఫిష్ ల్యాండింగ్ సెంటర్ అభివృద్ధి ఉన్నాయన్నారు. అలాగే మత్స్య మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో నిధులు ఖర్చు చేస్తాయని పేర్కొన్నారు. అలాగే పి యంయంయస్ కింద 58 ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, డ్రెడ్జింగ్ ప్రాజెక్టులకు మొత్తం రూ.3184.27 కోట్లలో కేంద్ర వాటాగా రూ. 1771.87 కోట్లు మంజూరు చేశామన్నారు. మంజూరైన ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని వివరించారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యం- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)
కల్పించే విషయంలో స్థానిక కౌన్సిలర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ప్రజలచే ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో వుండాలని సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి నగర పంచాయితీ కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, కౌన్సిలర్లు పుట్టా లక్ష్మమ్మ, షాహుల్, హోజరత్తయ్య, తాళ్ల వైష్ణవి, అత్తిపల్లి శివ టిడిపి అర్బన్ రూరల్ మండల అధ్యక్షులు లు యర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, రామానాయుడు, తాళ్ల నరసింహ స్వామ తదితరులు పాల్గొన్నారు.

## పాలూరు, డొండపాడులో పొలం పిలిచింది

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :కందుకూరు మండలంలోని పాలూరు, డొండపాడు గ్రామాలలో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వి రాము మాట్లాడుతూ ప్రస్తుతం అధిక వర్షాలు కారణంగా వరి మాగాణి పొలాల్లో నీరు నిలబడకుండా కాలువలు తీసుకొని బయటకు పంపాలని తెలిపారు శనగ వేసే రైతులు భూమి బాగా ఆరిన తర్వాత మాత్రమే విత్తనాలు విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలని సూచించారు.రైతులందరూ తప్పనిసరిగా మీ రైతు సేవా కేంద్రాలలో పొలం పాస్సు బుక్ లేదా కౌలు రైతులు కౌలు కార్డు ఆధార్ కార్డు తీసుకొని గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా పంట నమోదు చేసుకోవాలని కోరారు. తద్వారా రాబోయే రోజుల్లో పంట నష్టం, పంటల బీమా వర్తిస్తుందని మరియు కొనుగోలు కేంద్రాలలో పంట దిగుబడి అమ్ముకోవచ్చునని తెలియజేసారు, అలాగే పంటలకు బ్యాంకు నందు రుణాలు తీసుకోని రైతులు రబీ సీజన్లో వేసిన పంటలకు భీమా చేయించుకోవాలని ఒక ఎకరానికి వరికి రూ 160.00,మినుము రూ 38.00, శనగ రూ.56.00చొప్పున మీ సేవా కేంద్రాలలో భీమా చేయించుకోవాలని తెలిపారు,తదుపరి వరి పంట పొలాలను పరిశీలించి, వరిలో యూరియా వాడకాన్ని మోతాదుకు మించి వాడకూడదని తెలియజేసారు.వరిలో ఆకుముడత నివారణకు మార్షల్ 2.0 మి. లీ లేదా కార్టప్ హైడ్రో క్లోరైడ్ 2.0 మి. లీ. ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని సూచించారు. పై కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ పర్యవేక్షకులు షేక్.ఖాసిం, జూనియర్ పశువైద్య అధికారి షేక్. వెంకటేశ్వర్లు రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అక్రమ లే అవుట్ల పై తక్షణ చర్యలు తీసుకోండి :ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :అక్రమ లే అవుట్లు వేసే రియల్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డి పాళెం నగర పంచాయతీ సర్వసభ్య సమావేశానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపక్ష వైసిపి కౌన్సిలర్లు లేవనెత్తిన అభ్యంతరాలపై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్పందిస్తూ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా అజెండా కాపితో పాటు అభివృద్ధి పనుల ఎస్టిమేషన్ వివరాల సభ్యులకు అందచేయాలని ఆమె కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డిని ఆదేశించారు. బుచ్చిరెడ్డి పాళెం నగర పంచాయతీ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నిబంధనలను అతిక్రమించి వేసే లే అవుట్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరిగేషన్ కాలువలు ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎలక్ట్రిక్ పోల్స్ కు ఫ్లెక్సీలు కట్టడం వల్ల యాక్సిడెంట్లు జరుగుతున్నాయని పోల్స్ కు ఫ్లెక్సీలు కట్టకుండా నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులలో అవినీతిని ఉపేక్షించబోమన్నారు. అభివృద్ధి పనులకు ఉద్దేశించిన 15వ ఆర్థిక సంఘం నిధులను అభివృద్ధి పనులకే వినియోగించాలన్నారు. ప్రజారోగ్యం, అభివృద్ధిపై దృష్టి సారించాలని బుచ్చి నగర పంచాయతీ అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే హితోపదేశం చేశారు.

## ముత్తుకూరు రోడ్డు సెంటర్లో అంగళ్లను ప్రారంభించిన నెల్లూరు రూరల్ శాసనసభ్యులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు నగరంలోని ముత్తుకూరు సెంటర్లో గల రోడ్డు మార్గం వ్యాపారస్తుల అంగళ్లను ప్రారంభించిన నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ పరిధిలో రోడ్డు మార్గం వ్యాపారస్తులకు ఎప్పుడు అండగా ఉంటానని ఇటువంటి సమస్య ఉన్న పరిష్కరిస్తానని తను ఎప్పుడు పేదల పక్కన ఉండి పేదవారి సమస్యలు పరిష్కారానికి పోరాడుతానని అన్నారు ఇక్కడ ఉన్నటువంటి సిపిఎం నాయకులు ఈ రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులకు ఎంతో అండగా ఉంటున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నగర్ నాయకులు కాయం శ్రీనివాసులు కత్తి శ్రీనివాసులు కట్టా సతీష్ నజీర్ నారాయణ సంపూర్ణమ్మ సుధాకర్ నాగేశ్వరరావు మస్తాన్, అబ్బాయరెడ్డి,బ్రహ్మం,ఎల్లంకివెంకటేశ్వర్లు,,శ్రీనివాసులు రెడ్డి నరసింహ సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో డొంకకు మరమ్మత్తుల పనులు

విశాలాంధ్ర- కావలి రూరల్:కావలి మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు తుళ్లూరు తిరుపతి స్వామి కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు తన స్వీయ నిధులతో కావలి మండలం తాళ్లపాలెం పంచాయతీలోని రామచంద్రపురం గ్రామంలో ఉన్న పొలాలకు వెళ్లే డొంక కాలువకు మరమ్మత్తుల పనులు చేపట్టారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు డొంక కాలువ దిగిపోవడంతో పొలాలకు వెళ్లేందుకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో రైతాంగం చాలా ఇబ్బందులకు గురయ్యారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించకపోవడంతో రైతంగం పొలాల్లోకి వెళ్లి వరి సాగు చేసేందుకు రైతులకు ఇబ్బందిగా మారింది. రామచంద్రపురం గ్రామంలోని రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించిన జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తుళ్లూరు తిరుపతి స్వామి తన సొంత డబ్బులతో డొంక మరమ్మతు పనులు దగ్గరుండి చేపించారు. దీంతో రైతంగం వ్యవసాయ సాగు చేసుకోవడానికి అనువుగా మారింది. ఆ యువ నాయకుడు రైతులు పడుతున్న కష్టాన్ని గుర్తించి డొంక సహాయక చర్యలు చేపట్టడంతో రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తిరుపతి స్వామి మాట్లాడుతూ కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు డొంక మరమత్తుల పనులు చేపట్టడం జరిగిందన్నారు.రైతన్నలకు ఏ కష్టం వచ్చినా జనసేన పార్టీ అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. రైతులు పొలాల్లోకి వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారని తెలిసి నా చేతనైన సాయం చేసి రైతన్నలకు అండగా నిలబడటం జరిగిందన్నారు. సన్నకారు రైతులు కావడంవల్ల డొంక మరమ్మత్తు పనులు చేపించుకోలేకపోయారని తెలిపారు. ఈ విషయాన్ని నా దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే ఆదేశాలతో ఈ చిరు సాయం చేయడం జరిగిందన్నారు.

## రేపటి నుంచి మండలంలో రెవెన్యూ గ్రామసభలు

విశాలాంధ్ర-ముత్తుకూరు :మండలంలో ఈనెల ఆరవ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని డిప్యూటీ తాసిల్దార్ ప్రదీప్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల రైతులు తమ భూ సమస్యలపై ఈ గ్రామ సభలలో అర్జీలు ఇచ్చి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ఈ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. డిసెంబరు ఆరవ తేదీన కృష్ణపట్నం గ్రామ సచి వాలయం, 7వ తేదీన ముత్తుకూరు గ్రామ సచివాలయం నందు, 10 వ తేదీన నేలటూరు సచివాలయం నందు, 12న పైనాపురం సచివాలయం నందు, 17వ తేదీన ఈపూరు వన్ బి సచివాలయం నందు, 19వ తేదీన ఆముదాలపాడు సచివాలయం నందు, 21న బ్రహ్మ దేవం సచివాలయం నందు, 24న పెడతా పోలూరు సచివాలయం నందు, 26న మల్లూరు సచివాలయం నందు, 28న తాళ్లపూడి సచివాలయం నందు, 31 న దొరువుల పాలెం సచివాలయంలో, జనవరి 2 నారికేళ్లపల్లి సచివాలయం నందు, జనవరి 4న వల్లూరు సచివాలయం, జనవరి 7న వల్లూరు వారి కండ్రిగ గ్రామసభ తాళ్లపూడి సచివాలయం నందు, రేపల్లె బిట్ 5 కొట్టెంపాడు సచివాలయం లో ఈ జనవరి 8న గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## టిడ్కో గృహాల వద్ద పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొ రేషన్ :నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ ఆదేశాల మేరకు కార్పొరేషన్ పరిది లోని 54 డివిజన్ వెంకటేశ్వరపురం టిడ్కో గృహ సముదాయాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ పనులను నిర్వహిస్తున్నారు. సోమవారం నుంచి క్రమం తప్పకుండా 15 రోజుల పాటు జరగనున్న స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ప్రతిరోజు 30 మంది కార్మికులు గృహ సముదాయాల పరిసరాలలోని పిచ్చి మొక్కలను తొలగించి, ఏపుగా పెరిగిన గడ్డిని తొలగించి ప్రాంగణాలను శుభ్రం చేస్తున్నారు. స్థానిక ప్రజలకు కీటకాల నుంచి సంరక్షణతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక సంస్థ ఎం.హెచ్.ఓ. డాక్టర్.చైతన్య తెలిపారు.

## అరబిందో సంస్థ యాజమాన్యానికి కఠినశిక్షలు పడాలి : సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: 108,104 సర్వీసుల నిర్వహణలో జరిగిన అక్రమాలపై సీబీఐ లేదా సీఐడీ విచారణ జరిపించాలని పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం నెల్లూరు టీడీపీ కార్యలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో సత్యం రామలింగరాజు, జీవీకే సంస్థలు 108 సర్వీసులను సమర్థవంతంగా నిర్వహించి రోల్ మోడల్గా నిలిచాయి 2019 లో 108, 104 అంబులెన్సుల బాధ్యతను జీవీకే నుంచి అరబిందో సంస్థ చేజిక్కించుకుందన్నారు. అరబిందో రంగంలోకి దిగినప్పటి నుంచి ప్రభుత్వం చెల్లించే నిర్వహణ ఖర్చులను అమాంతంగా రెట్టింపు చేశారు. ట్రస్టు ఆధ్వర్యంలో సేవా ధృక్పథంతో అందించాల్సిన సేవలను అరబిందో వ్యాపారమయం చేసేసింది.సేవను వదిలేసి దోపిడీలోకి వెళ్లిపోయారు. 2019 వరకు ఒక్కో 108 అంబులెన్సుకు పాతదైనా, కొత్తదైనా నెలకు జీవీకేకి రూ.1.30 లక్షలు చెల్లిస్తుంటే అరబిందో వచ్చిన తర్వాత పాత వాహనానికి 2.28 లక్షలు, కొత్త వాహనానికి 1.78 లక్షలకు పెంచారు 104అంబులెన్స్కు నెలకు రూ.1.80లక్షలు చెల్లించేలా ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది.104 అంబులెన్స్ నిర్వహణకు సంబంధించి అరబిందో సంస్థ రూ.175 కోట్లు అదనంగా వసూలు చేసిందన్నారు.

## బంగ్లాదేశంలో జరుగుతున్న అరాచక పాలనపై ర్యాలీ

విశాలాంధ్ర- రాపూరు: హిందూ రక్ష వేదిక ఆధ్వర్యంలో బంగ్లా దేశలల్లో హిందూవుల పై జరుగుతున్న అరాచక పాలన పై బుధవారం రాపూరు సిద్దల సెంటర్ నుంచి తాహ సిల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీ చేపట్టారు. తదుపరి తాసిల్దారుకు వినతి పత్రం సమర్పించారు. గత ఐదారు నెల్లు నుంచి బంగ్లాదేశ్లో మైనారీ హిందువులపై హింసాత్మకమైన చర్యలను జరు గుతున్నాయి వాళ్ళ ఆస్తులను షాపులను సుమారు 2500 ఘట్టాలు జరిగాయి. సుమారు 50000 మందిని మతం మార్చారు హిందు వులను చాలా హింసిస్తున్నారు యూనిస్ ప్రభుత్వం ఇస్కాన్ బ్రహ్మ చారి చిన్మయ కృష్ణ దాస్ ను అక్రమ అరెస్టును నిలిపివేసి ఎమ్మటే అత న్ని విడుదల చేయాలి. ఈ కార్యక్రమంలో హిందూ రక్ష వేదిక కన్వీనర్ ఎస్ ఆర్ పంతులు హిందూ సంఘాలు వ్యక్తులు శివకు మార్ రాఘవరెడ్డి వెంకట రెడ్డి గణపతి బ్రహ్మయ్య వెంకటరత్నం ప్రసాదు, హిందూ అభిమా నులు తదితరులు పాల్గొన్నారు.

## బాక్సింగ్‌లో రాణించిన విద్యార్థినులను అభినందించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:మచిలీపట్నంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవల్ బాక్సింగ్ పోటీలలో ద్వితీయ స్థానంలో నిలిచి 12 వెండి 1 కాంస్య పతకాలుసాధించిన కోవూరు జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థినులను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను బాక్సింగ్ క్రీడలో ప్రోత్సాహించిన పిఇటి దేవిక, ప్రధానోపాధ్యాయురాలు ఘూన్సీరాణిని ప్రశాంతి రెడ్డి ప్రసంశించారు.

## పారిశుధ్యంపై దృష్టి సారించిన ఈవో

విశాలాంధ్ర- వరికుంటపాడు: మండలంలోని జంగం రెడ్డిపల్లిలో డ్రైనేజీ లేనందున రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తుండడంతో స్థానికులు పంచాయతీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఈవో (పిఆర్ అండ్ ఈడి ) నాగూర్ వలి వెంటనే స్థానిక సిబ్బందితో మురుగు నీరు రోడ్లపై ప్రవహించకుండా చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ నాగూర్ వలి, పంచాయతీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## శివుని విగ్రహం ప్రారంభానికి సిద్ధం

విశాలాంధ్ర- మనుబోలు:మండల కేంద్రమైన మనుబోలు స్మశానంలో పరమ శివుని విగ్రహం ప్రారంభానికి సిద్ధంగా ఉంది గతంలో స్మశా నంలో స్వర్గధామం నిర్మించిన పార్టీశ్వర్ రెడ్డి శివుని విగ్రహమును ప్రారంభించేందుకు సన్నహాలు చేస్తున్నారు ఇందులో భాగంగా గత రెండు రోజుల క్రితం శివుని విగ్రహాన్ని స్మశానంలో దిమ్మ కట్టి అమర్చారు స్మశానంలో శివుని విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తున్న పార్థిస్వార్ రెడ్డిని పలువురు అభినందిస్తున్నారు. తన సంపాదనలో సొంత నిధులతో ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న పార్థును ప్రతి ఒక్కరూ మరిన్ని పుణ్య కార్యక్రమాలు చేయాలని కోరుకుం టున్నారు. స్మశాన నడి మధ్యలో శివుని విగ్రహ ఏర్పాటు చేయడంతో స్మశానం కూడా కలకల్లాడుతుంది శివుని విగ్రహ ఏర్పాటుతో స్మశానానికి కళ వచ్చిందని పలువురు పేర్కొంటున్నారు త్వరలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం చేయబోతున్నట్టు ఆయన తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న బియ్యం లారీ పట్టివేత : ఎంఆర్ఓ

### లారీ, 120 బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు

**విశాలాంధ్ర- కావలి రూరల్:**కావలి పట్టణం వెంగయ్యగారి పాలెం నుంచి హైవే వైపు వెళ్లే రోడ్డు దగ్గర బుధవారం మధ్యాహ్నం అక్రమంగా తరలి వెళ్తున్న రేషన్ బియ్యాన్ని కావలి ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ పట్టుకున్నారు. స్థానికులు ఎమ్మార్వోకు సమాచారం ఇవ్వడంతో ఆర్ ఐ తో కలిసి వెళ్లి లారీని పట్టుకున్నారు. లారీలో 120 బస్తాలు ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమంగా తరలిస్తున్నారు. ఆ లారీలో ఉన్న బియ్యాన్ని పరిశీలించి రేషన్ బియ్యం గా ఎమ్మార్వో శ్రావణ్ కుమార్ నిర్ధారించారు. లారీలో అక్రమంగా తరలి వెళ్తున్న బియ్యం సుమారు మూడు లక్షలు వరకు ఉంటుందని ఆయన అంచనా వేశారు.ఒకటో పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. ఒకటే పట్టణ పోలీసులు లారీని అదుపులో తీసుకున్నారు.బియ్యం బస్తాలను సివిల్ సప్లై ఆఫీస్ కు తరలిస్తున్నట్లు ఎమ్మార్వో తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఈనెల 15 లోపు పంటల బీమా చేయించుకోవాలి : వనమా రవికుమార్

**విశాలాంధ్ర-వరికుంటపాడు** : రబీ సీజన్లో సాగు చేయుచున్న పంటలకు ఈ-పంట నమోదు ప్రక్రియ ప్రారంభమైనదని, రైతులు ఈ-పంటతో పాటు ఈనెల 15వ తేదీ లోపు పంటల బీమా చేయించుకున్నట్లయితే ప్రకృతి వైపరీత్యాల వలన సంభవించే నష్టాలకు ప్రభుత్వ సహకారం ఉంటుందని వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు. రబీలో శనగ, మినుము, పెసర, వేరుశెనగ సాగు చేసే రైతులు ఈ-పంట నమోదు అనంతరం ఆయా వ్యవసాయ సహాయకుని వద్ద నుండి పంట సాగు పత్రాన్ని తీసుకొని మీసేవ కేంద్రంలో ఈ నెల 15 తేదీలోపు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పంటల బీమా పథకం కొరకు ప్రీమియం నగదు చెల్లించి నమోదు చేసుకోవాలి అని తెలిపారు. అలాగే వరి పంట సాగు చేయు రైతులు ఈనెల 31వ తేదీ లోపు నమోదు చేసుకోవాలి అని తెలిపారు. ఒక ఎకరాకు శనగ పంటకు 56 రూపాయలు, మినుము పంటకు 38 రూపాయలు, పెసర పంటకు 36 రూపాయలు, వేరుశనగ పంటకు 60 రూపాయలు, వరి పంటకు 168 రూపాయలు చొప్పున ప్రీమియం చెల్లించిన రైతులకు పంట నష్టం వాటిల్లినట్లయితే ఒక ఎకరాకు శనగకు రూ.28,000, మినుముకు రూ.19,000, పెసరకు రూ.18,000, వేరుశనగకు రూ.30,000, వరికి రూ.42,000 భీమా నగదు వస్తుంది కాబట్టి రైతులు ముందు జాగ్రత్తగా ఈ-పంటతో పాటు పంటల భీమా త్వరితగతిన చేసుకోవాలని తెలిపారు.

## పంటల బీమా పథకంపై రైతులకు అవగాహన

**విశాలాంధ్ర-వలేటివారిపాలెం** : పొలం పిలుస్తుంది కార్యక్రమం వలేటి వారిపాలెం మండలంలోని వలేటి వారిపాలెం, అంక భూపాలపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంటల బీమా పథకంకు సంబంధించి టాటా ఏఐజి ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి రామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంటలకు భీమా చేయించుకోవడం వలన తుఫాన్లు, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందించటం జరుగుతుంది ఎంపిక చేసిన పంటలను సాగు చేస్తూ నిర్ణీత సమయంలో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న కవులు రైతుతో సహా రైతులందరికీ కూడా ఈ బీమా పథకం లో చేరటానికి అర్హులు. నెల్లూరు జిల్లాకి 5 పంటలుకు నోటిఫై చేయటం జరిగింది వాటి ప్రీమియం వివరాలు వరి ఎకరాకు 168 రూపాయిలు, మినుములు 38 రూపాయలు, శనగ పంటకు 56 రూపాయలు పెసర పంటకు 36 రూపాయలు వేరుశెనగకు 60 రూపాయలు ప్రీమియం చెల్లించినట్లయితే పంటల బీమా పథకం మనకు అర్హులవుతారు వరికి తప్ప మిగిలిన అన్ని పంటలకు ఈనెల 15 డిసెంబర్ చివరి తేదీ వరికి మాత్రం 31 డిసెంబర్ చివరి తేదీ అని తెలియజేశారు.బ్యాంకు నందు రుణం తీసుకున్న రైతులకు సూచించిన సేవింగ్స్ బ్యాంక్ ఖాతాకు పరిహారం ఆన్లైన్ ద్వారా జమ చేస్తారన్నారు. మీ గ్రామ సచివాలయం పరిధిలోని రైతు సేవ కేంద్రం లోని గ్రామ వ్యవసాయ, ఉద్యానవన సహాయకులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన సహాయకులు పి నాగరాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ చొరవతో గిరిజనులకు ఆహారం పంపిణీ

**విశాలాంధ్ర-బిట్రగుంట:** బోగోలు మండలం విశ్వనాథరావుపేట మేజర్ పంచాయతీ రామస్వామి పాలెం గిరిజన కాలనీలో గతవారం రోజులుగా కురుస్తున్న భారీవర్షాలకు నివాస గృహాలలోనికి నీరుచేరి వంట చేసుకునే పరిస్థితి లేకుండాపోయింది. ఈ విషయాన్ని స్థానిక దళిత నాయకుడు బత్తుల రవిచంద్ర బుధవారం బోగోలు తాసిల్దార్ మలిశెట్టి సురేష్ బాబు దృష్టికితీసుకెళ్లారు. తక్షణం స్పందించిన తాసిల్దార్ స్థానికగ్రామ రెవెన్యూఅధికారి రామ్మోహన్, అశోక్‌లను కాలనీకి పంపి గిరిజనులకు అవసరమైన భోజనంపర్పాట్లు చేశాడు. దీంతో సకాలంలో స్పందించిన తాసిల్దార్‌కు గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్నకారు అన్న దాతల ఆర్త నాదాలు :అళహరి సుధాకర్

**విశాలాంధ్ర -కావలి :**కావలి నియోజకవర్గ, జనసేన పార్టీ ఇంచార్జ్ అళహరి సుధాకర్ మాట్లాడుతూ నా దృష్టికి వచ్చిన రైతన్నల గోడు వివరిస్తూ,,ప్రకృతి వైపర్యాలకు ఎవ్వరు కూడా ఎదురోడ్డ లేరు మన ఖర్మరా అని జీవితాలను గాలిలో దీపంగా వదిలి వేస్తారు కాని- ఉలవపాళ్ళ, తిప్పా, అల్లిమడుగు, బోగోలు, కోవూరు పల్లి, సింగపేట గ్రామాల రైతులు గత కొన్నేళ్లు గా "రామన్న" చెరువు 6 నెంబర్ పంట కాలువతో వీరి జీవితాలు ఆధారపడి ఉంది, కారణం వర్షా కాలంలో రామన్న చెరువుకు పడమర వైపు కురిసే వర్షపు నీరు మొత్తం 6 వ నెంబర్ కాలవ మీద బ్రిటిష్ కాలంలో కట్టబడిన అక్విడక్ట్ ద్వారా 3:5 కిలోమీటర్ దూరం లో ఉండే అల్లూరు స్వాంప్ ద్వారా సముద్రం లోకి వెలుతాయి, కాని ఆ అక్వి డక్ట్ శిదిలావస్తాలో ఉంది, దక్ట్ పూర్తిగా మట్టితో గుర్రపు దెక్కతో కప్పు బడి వర్షపు నీరు పారుదలకు అంతరాయం కలుగుతుంది, దీని వలన దాదాపు 7000 ఎకరాల పంట పొలాలు నీటి లో మునిగి చిన్న పాటి రైతుల కన్నీళ్ల కు అవధులు లేవు. సంబంధిత ప్రభుత్వ అధికారుల మరియు నిర్లక్ష్య ధోరణి వలన దాదాపు 7000 ఎకరాల పంట పొలాలు సేద్యం చేసుకొనే చిన్న పాటి రైతాంగం ప్రస్తుత వర్షాలకు దిక్కు తోచక వాళ్ళ జీవితాలు గాలి లో పెట్టిన దీపంలా ఉంది వారి పరిస్థితి. దీనికి తోడు రామన్న చెరువుకు ఉత్తర భాగం లో ఉండే ఎల్లప కాలువ గత కొంత కాలం గా శుభ్రపరిచే నాథుడే లేడు. ఈ విషయం డిఈ -ఇరిగేషన్ దృష్టికి తీసుకొని వెళ్లగా అయన కాని ఏఈ -అల్లూరు కాని ఏమాత్రం చలనం లేదు కారణం తెలియదు. ఇదే విషయం డి ఈ -డ్రైన్స్ దృష్టిలో కి సదరు రైతన్నలు విన్నవించుకొంటె ఆవిడ యుద్ధ ప్రాతిపదికన నిన్న వచ్చి సదరు రైతన్నలను కలిసి ప్రభుత్వం తో మాట్లాడి నిర్ణయం తీసుకొంటామని మాట ఇచ్చారు.6 నెంబర్ పంట కాలువ పూర్తి గా మట్టి, కర్ర తుమ్మ, గుర్రపు డెక్క తో నిండిపోయి ఉన్నది, పొలాలు పారుదల లాకులు దీనావస్థలో ఉన్నాయ్ దీనివలన చాలా నీరు వృధా అవుతుంది. ఈ విషయాన్నీ సదరు డిఈ ఇరిగేషన్‌తో రైతన్నలు విన్నవించుకోగా దీనిగురించి పట్టించుకొలేదు. కారణం తెలి యదు.ఈ విషయం మీడియా ద్వారా ప్రభుత్వ పెద్దలకు రైతన్నలు నా ద్వారా విన్నవించవాసిందిగా కోరుతు సదరు ప్రభుత్వ అధికారులు చర్యలు తీసు కొంటారని ఎదురు చూస్తున్నారు. ఈ విషయాన్ని కావలి ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకోనివెళ్లి త్వరలో ఈ రైతన్నల బాధలు తేరేవిధంగా చర్యలు తీసుకుంటామని మాట ఇవ్వడము జరిగిందని తెలియపరిచారు.

## ఘనంగా భారతీయ నౌకాదళ దినోత్సవం

**విశాలాంధ్ర -కావలి :**కావలిలోని వెంగళరావు నగర్‌లో శ్రీ పొట్టిశ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాలలో 10 ఆంధ్ర నావల్ యూనిట్ ఆధ్వర్యంలో భారతీయ నౌకాదళ దినోత్సవం జరుపుకొన్నారు.పాఠశాల ప్రధానో పాధ్యాయులు సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్ మాట్లాడుతూ నౌకాదళ విస్తరణ,ప్రాముఖ్యత , ఓడ రేవులు వాటి పనితీరు,యుద్ధ సమయాలలో దేశ రక్షణకు ఉపయోగపడే విధానం గురించి క్షుణ్ణంగా వివరించారు. జీవశాస్త్ర అధ్యాపకులు కె. యస్.కె అంజాద్ ఆలీ మాట్లాడుతూ నౌకాదళ సిబ్బంది నియామకాలు,దేశం కోసం వాళ్ళు చేసే సాహసోపేత నిర్ణయాలు మరియు వాళ్ళు కుటుంబాలకు దూరంగా ఉండి మనల్ని కాపాడుతూ ఉన్న విధానాన్ని వివరించి కాడేట్స్ లో స్ఫూర్తి నింపారు. ఎన్.సి.సి.ఆఫీసర్ తిప్పిరెడ్డి కొండారెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 4 న ఎందుకు మనం నావికాదళ దినోత్సవం జరుపుకోవాలి మరియు భారతీయ నౌకాదళ పిత గా ఛత్రపతి శివాజీ భోంస్లే నీ ఎందుకు పిలవాల్సి వచ్చింది వివరించారు.కార్యక్రమంలో 2024 జూన్ 20 నుండి జూన్ 29 వరకు విద్యానగర్‌లోని ఎన్.బి. కే.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన వార్షిక శిక్షణా తరగతులు కు హాజరైన కాడేట్స్‌కు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. నౌకాదళ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన,బొమ్మలు గీయటం పోటీల లో అసమాన ప్రతిభ కనబరిచిన కాడేట్స్ బి.దీక్షిత, పి.జ్ఞానశ్రీ, యం.ప్రణవికి ఎన్‌సి.సి అధికారి బహుమతులు ప్రధానం చేశారు.

## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంఈఓ

**విశాలాంధ్ర-రాపూరు:**రాపూరు మండలంలోని గోనుపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన పరక్ రాష్ట్రీయ సర్వేక్షన్ 2024,నాస్ 2024 సర్వేలో భాగంగా 30 మంది 9వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షను మండల విద్యాశాఖ అధికారి గుండ వోలు శ్రీనివాసులు పర్యవేక్షించారు. జి.వి కె. చిన్మయ విద్యాలయం టి.జి.టీ. కె. రూప ఆద్వర్యంలో నెల్లూరులోని ప్రభుత్వ బిఈడి కాలేజ్ క్షేత్ర పర్యవేక్షకులు బీవీ కృష్ణారెడ్డి ఈ పరీక్షను నిర్వహించారు. ఈ కేంద్రాన్ని మండల విద్యా శాఖాధికారి పర్యవేక్షించారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేంద్ర కుమార్, విజయలక్ష్మి,పెనుబర్తి పాఠశాలల సముదాయం సీఎంఆర్టి నర్సింహులు, ప్రసన్న పాల్గొన్నారు.

## పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలోని హుండీ లెక్కింపు

**విశాలాంధ్ర-రాపూరు:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రం లోని శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి వారి ఆలయంలో 77 రోజులకు గాను స్వామి వారి ఆలయంలో ఉన్న హుండీలు లెక్కించారు. మొత్తం రూ.79,66, 645, మిక్స్ బంగారు ఆభరణాలు 000.290. 000 గ్రాములు, మిక్స్ వెండి ఆభరణాలు కేజీ 003.500.000గ్రాములు వచ్చింది. విదేశీ కరెన్సీ యుఎస్ ఎ 1 డాలర్లు - 3,10డాలర్లు - 1, కువైట్ దినార్లు1-7, దినార్లు-1/4-6, దినార్లు 1/2-1, 5 దినార్లు-1, 10 దినార్లు -1 ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్, కార్యనిర్వహణఅధికారి పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ప్రధాన అర్చకులు, పెంచలకోన ఔట్ పోస్ట్ పోలీస్ వారు, జిల్లా ఎస్‌బి ఐ బ్యాంక్ రిటైర్డ్ అసోసియేషన్ నెల్లూరు, అంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్, బ్యాంక్ సిబ్బంది,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. హుండీ లెక్కింపునకు పర్యవేక్షణ నిమిత్తం నెల్లూరు జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనరు కోవూరు. జనార్ధన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఎం సుధీర్ హాజరయ్యారు. హుండీల ద్వారా వచ్చిన మొత్తాన్ని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు పెంచలకోన బ్రాంచ్‌నకు జమ చేసినట్లు కార్యనిర్వహణాధికారి పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## పుస్తకాలను నేస్తాలుగా చేసుకోండి : యంఇఓ

**విశాలాంధ్ర- కావలి:**స్థానిక వెంగళరావు నగర్‌లో శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నతపాఠశాలలో బుధవారం తొమ్మిదవ తరగతి విద్యార్థులకు పరకాష్ రాష్ట్రీయ సర్వేక్షణ్- 2024 భాగంగా నేషనల్ అచీవ్మెంట్ సర్వే భాగంగా 9వతరగతి విద్యార్థులు 91 మందికి గాను ప్రణాళిక బద్ధంగా 30 మందిని ఎంపిక చేసి పరీక్షను బొగ్గుల. అనిత పర్యవేక్షణలో ఓ.రమేష్ బి.యిడి ట్రెని టీచర్ ఆధ్వర్యంలో నాన్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కావలి యం.ఇ.ఓ.,బండి గోవిందయ్య పాఠశాలను సందర్శించి పరీక్ష జరిగే తీరు తెన్నులను పరిశీలించారు. పిదప 10 తరగతికి జరుగుతున్న 100 నిర్వహణ కార్యక్రమాలను 10 ఎ,10బి సెక్షన్ వారిని పరిశీలన చేసి ఓత్తిడి లేక ప్రశాంతంగా చదివితే ప్రతి ఒకరు మంచి ఫలితాలు సాధిస్తారని పట్టుదలతో చదవాలన్నారు.అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలన చేసి హాజరైన ఉపాధ్యాయుల రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ఈకార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్,ఐ.శ్రీనివాసులు బి.శాంతకుమారి సిఆర్పి.నాగలక్ష్మిపాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పంటల బీమా పథకాన్ని రైతన్నల సద్వినియోగం చేసుకోవాలి

**విశాలాంధ్ర-జలదంకి :** ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పంటల భీమా పథకం ఈ సంవత్సరం అనగా 2024 రబీ సీజన్లో ప్రారంభించారు. ఇందులో ప్రధాన పంటలైన వరి,పచ్చిశెనగ, మినుము పంటలకు ఈ బీమా వర్తిస్తుందని మండల వ్యవసాయ అధికారిణి శైలజ తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన జలదంకిలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం లో వరి పంటకు ఎకరానికి 168, మినుము పంటకు ఎకరానికి 38, పచ్చిశెనగ పంటకు ఎకరానికి 56 రూపాయల చొప్పున కామన్ సర్వీస్ సెంటర్ లో చలానా కట్టి నమోదు చేసుకోవాలని రైతన్నలకు తెలియజేశారు. దానికి ముందుగా ఈ పంట నమోదు చేసుకోవాలన్నారు. ఈ విధంగా ఇన్సూరెన్స్ చేసుకోవడానికి వరి పంటకు ఈ నెల ఆఖరి వరకు, పప్పు దినుసు పంటలకు ఈనెల 15వ తేదీ లోపల ఇన్సూరెన్స్ కట్టుకోవచ్చు అన్నారు. ఇన్సూరెన్స్ కట్టడానికి ముందు ఈ పంట నమోదు చేసుకోవాలని, ఈ పంట చేసిన రసీదు తీసుకొని కామన్ సర్వీస్ సెంటర్ కు వెళ్లి ఇన్సూరెన్స్ నమోదు చేసుకోవాలని రైతన్నలకు సూచించారు. ఇన్సూరెన్స్ నమోదు జరిగిన తర్వాత ఏమైనా కారణాలతో పంట నష్టం జరిగితే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పంట నష్టపరిహారం రైతుల యొక్క బ్యాంకు ఖాతాలలో జమ చేస్తారని తెలియజేశారు.

## నేడు చిన్నమ్మ పాలెంలో అయ్యప్ప స్వామి మహా అంబలం పూజ

**విశాలాంధ్ర-వలేటివారిపాలెం** :వలేటి వారిపాలెం మండలంలోని చిన్నమ్మ పాలెం గ్రామంలో ఈనెల5వ తేదీ సాయంత్రం 7:00గంటలకు అయ్యప్ప స్వామికి విశిష్టమైన "అంబలం పూజ కార్యక్రమం, "108 కలిశాలతో మహా కుంబాభి షేకం కార్యక్రమం జరుగుతుందని చిన్నమ్మ పాలెం అయ్యప్ప సేవా సంఘం వారు బుధవారం తెలియజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చిన్నమ్మ పాలెం లో జరిగే అంబలం పూజ మరియు 108 కలిశాలతో జరిగే మహా కుంబాభి షేకం కార్యక్రమానికి మండలం మరియు ఇతర ప్రాంతంలోని అయ్యప్ప స్వాములు మరియు భక్తులు పాల్గొని అయ్యప్ప స్వామి దివ్య సందర్శనము కావించి తీర్ధప్రసాదములు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కన్నె స్వాములు యం. నాగేశ్వర రెడ్డి,ఆర్. సంతోష్ రెడ్డి కోరారు. మార్తాల ఓబుల్ రెడ్డి ధర్మపత్ని పుల్లమ్మ,రామన సుధాకర్ రెడ్డి ధర్మపత్ని నాగలక్ష్మిలు భక్తులను ఆహ్వానించారు.

## ఆర్టీసి డిపోలో మొక్కలు నాటిన డిఎం అనిల్ కుమార్

**విశాలాంధ్ర-రాపూరు:**రాపూరులోని ఆర్టీసి డిపోలో బుధవారం నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ అద్వార్యంలో రాపూరు డిపో మేనేజర్ వై. అనీల్ కుమార్ చేతు లుమీదుగా మొక్కలు నాటె కార్యక్ర మం చేపట్టడం జరిగిందని ఎన్ఎం యుఏ డిపో సేక్రటరి ఏవి రమణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిపో మేనేజర్ ఎంవిఎస్ కృష్ణరావు పాల్గొన్నారు వీరితో పాటు ఎస్ టి ఐ అహ్మద్,ఎఎంఎఫ్ కరీముల్లా డి సి రహిమాన్,సిసిఎస్ డెలిగేట్ గస్ నిస్సార్ ఎన్ఎంయుఏ డిపో సెక్రటరీ ఏ.వి రమణయ్య, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సాధారణ కాన్పులు చేయడమే సరయుస్ లక్ష్యం - డాక్టర్ సుస్మిత

**విశాలాంధ్ర - ఉలవపాడు** :మండల కేంద్రమైనఉలవపాడులోని సరయుస్హాస్పిటల్లో ప్రధమ వార్షికోత్సవం బుధవారం డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన హాస్పిటల్ నందు ప్రతి బుధవారం ఓపి ఉచితంగా చూస్తామని ఆయన తెలిపారు.అలాగేప్రతి ఆదివారం షుగర్ టెస్ట్ తదితర టెస్టులు కూడా ఉచితంగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.అదే విధంగా తమ సంస్థ పేదలకు మధ్యతరగతి వారిని దృష్టిలో ఉంచుకొని నైపుణ్యం కలిగిన కార్పొరేట్ వైద్యులతో స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తూ స్థానికుల మన్ననలు పొందుతూ మొదట వార్షికోత్సవం నిర్వహించుకోవడం ఆనందం కలిగించిందని ఆయన తెలిపారు.అనంతరం డాక్టర్ సుస్మితమాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఈహాస్పిటల్లో గర్భవతులకు సాధ్యమైనంతవరకు సాధారణ కాన్పు చేయటమే మా లక్ష్యంగా భావిస్తామని ఆమె తెలిపారు. రాత్రి వేళలో ఎక్కువగా ఓపిలు వస్తున్నాయని ఆమె తెలిపారు. వీలైనంతవరకు డాక్టర్ రాజేష్ ఫోన్ నెంబర్ మరియు నా ఫోన్ నెంబర్ తీసుకుని ఎప్పుడైనా ఫోన్ చేయవచ్చని పేషంట్లకు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సూచనలను అందజేశారు. మండలంలో నెలకు రెండుసార్లుఉచిత వైద్య శిబిరాలు కూడానిర్వహిస్తున్నామనిడాక్టర్ రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుడ్లూరు భవితా కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

**విశాలాంధ్ర-గుడ్లూరు :** మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. వాస్తవానికి దివ్యాంగుల దినోత్సవం డిసెంబర్ 3వ తేదీన నిర్వహించవలసినప్పటికీ తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల కారణంగా దానిని నాలుగో తారీఖు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధ్యక్షులుగా గుడ్లూరు ఎంఈఓ-2 ఎం. గోవర్ధన్ ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులుగా పుట్టడం వారి తప్పు కాదని అది కొన్ని రకాల జన్యు సమస్యల వల్ల వంశపారపర్యంగావచ్చే సమస్యలతో సంభవిస్తుందని తెలియజేశారు. పిల్లలను ఈ భవిత కేంద్రంలో చేర్పించి ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయుల చేత ఎంతో ఓర్పుతో సహనంతో వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి విద్యాబుద్ధులు నేర్పించి వాస్తవంగా వారిలో మనోధైర్యాన్ని నింపి వారిని సమాజంలో సకలాంగులతో సమానంగా రూపొందించటమే భవిత కేంద్రాల లక్ష్యమని తెలిపారు. ఈ భవిత కేంద్రంలో అవసరమైన అనేక పరికరాలను వీల్ ఛైర్స్ , ట్రై సైకిళ్లను ఉంచడం జరిగిందని తెలిపారు. మండల పరిధిలో ఉన్న దివ్యాంగ పిల్లలను గుర్తించి వారిని భవిత కేంద్రంలో చేర్పించే మంచి కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అలాగే వారికి అవసరమైన వైద్య సేవలను మండల వైద్యాధికారులు పి. మారుతి రావు ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య సేవలు, అందిస్తున్నట్లు ఉచితంగా మందులు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన దాత అజయ్ బాబు అనే ఆర్ఎంపీ వైద్యులు మాట్లాడుతూ తన స్థాయిలో అడిగినప్పుడు ఇటువంటి విద్యార్థులకు సేవ చేసుకొనుటకు తమ వంతు బాధ్యతగా ఆర్థిక సాయం అందించుటకు సిద్ధంగా ఉంటానని తెలియజేశారు. ఇటువంటి విద్యార్థులకు ఏదో ఒక రీతిలో చేసే సహాయం వల్ల తనకు మానసిక సంతృప్తి లభిస్తుందని తెలిపారు. భవిత కేంద్రంలో విధులు నిర్వర్తించే ఉపాధ్యాయులు శరత్, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మేము ప్రతి దినము ప్రతి ఒక్కరి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని మంచి విద్యార్థులుగా తీర్చి దిద్దుటకు నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. గుడ్లూరు మండల యుటిఎఫ్ అధ్యక్షులు మనోహర్ మాట్లాడుతూ వీరిని గిఫ్టెడ్ చిల్డ్రన్స్గా పేర్కొన్నారు.ఇటువంటి ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు తమ పాప జన్మదినం సందర్భంగా వారందరికీ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు సలహాదారులు పాల్గొన్నారు. విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేసి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో భవితా కేంద్ర విద్యార్థులందరికి అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

**విశాలాంధ్ర-గుడ్లూరు:** మండలంలోని చిన్న లాటరీపి, నాయుడుపాలెం సచివాలయలను ఎంపీడీవో వై, వెంకటేశ్వరావు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయంలోని రికార్డులు పరిశీలించారు. ఉద్యోగుల హాజరు పరిశీలించారు. సచివాలయం ఉద్యోగులు సమయం పాలన పాటించాలని గ్రామంలోని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిశీలించాలని ఎంపీడీవో సూచించారు. గ్రామంలోని ప్రజలు, సమస్యలు,సంక్షేమ పథకాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకుంటే వెంటనే వారికి అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారం చేయాలని ఎంపీడీవో సూచించారు. గ్రామంలోని పారశుద్ధ్య పనులు పూర్తి చేయాలని అధికారులను సూచించారు.

## పంటపాలెం చెరుకు గండి

**విశాలాంధ్ర-ముత్తుకూరు :** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పై నుండి వస్తున్న వరద నీరు పంటపాలెం చెరువుకు భారీగా చేరడంతో బుధవారం సాయంత్రం నారికేల్లపల్లికి సమీపంలో చెరువుకు గండి పడింది. నారికేల్లపల్లి వద్ద మండపాలెం చెరువు పై పడడంతో చిన్న చెరువు సైతం పూర్తిగా నిండిపోయింది. పరిస్థితిని గమనించిన దొరువుల పాలెం టిడిపి నాయకులు మునుకూరు మురలీధర్ రెడ్డి, మిట్టపాలెం తెలుగు యువత నాయకులు దువ్వూరు రాకేష్ రెడ్డి లు సమాచారం తెలుసుకొని వెంటనే ఇరిగేషన్ ఏయి వేమారెడ్డికి సమాచారం ఇవ్వడంతో ఆయన చెరువుకు గండిపడిన చోటుకు వచ్చి పరిశీలించారు. దానిని చైన్తో కలిగిన ప్రోక్లైనర్ను తీసుకుని వచ్చి గండి పూడ్చే ప్రయత్నం చేస్తున్నారు. అయితే పంటపాలెం చెరువు నుండి కిందికి చెక్కలు ఎత్తి దిగువకు నీరు వదులుతున్నారు. అందువల్ల నారుమళ్ళకు కూడా ఇబ్బంది లేదని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. అయితే యుద్ధ ప్రాతిపదికన దీనిని పోర్చడం జరుగుతుందని నాయకులు తెలిపారు. అలాగే ఈ నీరు ప్రవహించడంతోఎలాంటి ప్రమాదం ఉండబోదని నాయకులు తెలిపారు.

## కొణిజేటి రోశయ్యకు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి ఘన నివాళి

**విశాలాంధ్ర -కావలి :**"మృదు స్వభావి,రాజనీతి, ఆర్థిక నిపుణుడు,సుదీర్ఘ రాజకీయ అనుభవం గల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తొలి ఆర్యవైశ్య ముఖ్య మంత్రి మాజీ గవర్నర్ కీ. శే. కొణిజెట్టి రోశయ్య తృతీయ వర్ధంతిని నిర్వహించారు.ఈ సందర్బంగా వారి విశేష సేవలను స్మరించుకుంటూ కావలి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు "తటవర్తి రమేష్" ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు.

## బిట్రగుంటలో "వన్ యూనియన్ వన్ ఇండస్ట్రీ" గుర్తింపు ఎన్నికలు

**విశాలాంధ్ర-బిట్రగుంట:**దక్షిణమధ్యరైల్వే విజయవాడడివిజన్ పరిధిలోనిబిట్రగుంట రైల్వేస్టేషన్ క్రూబుకింగ్ కార్యాల యంలో "వన్ యూనియన్ వన్ ఇండస్ట్రీ" నినాదంతో రైల్వేకార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలుబుధవారంమొదలయ్యాయి. ఈనెల 4,5,6 తేదీలలో నిర్వహించే ఎన్నికలలో బిట్రగుంటలోని రైల్వేశాఖకు చెందిన 923 మందిఓటర్లు రహస్యబ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలలో పాల్గొననున్నారు.ఈఎన్నికలలోరైల్వేడిపార్ట్మెంట్ కుచెందిన మజ్దూర్ యూనియన్, ఎంప్లాయిస్ సంఘ్, రైల్వేమజ్దూర్ యూనియన్, దక్షిణమధ్యరైల్వే కార్మికసంఘ్, కార్మికసంఘాలుపోటీ పడుతున్నాయి. ఎన్నికలలో 30 శాతంఓట్లుసాధించిన కార్మికసంఘానికి ప్రభుత్వగుర్తింపులభిస్తుంది.సాధారణంగా ప్రతిరెండు సంవత్సరాలకు ఒకసారినిర్వహించవలసిన ఈఎన్నికలుగతంలో 2013లో నిర్వహించారు.కొన్ని అనివార్యకారణాలతో ఈదఫా ఆలస్యంగా2024లో నిర్వహిస్తున్నారు. ఎన్నికల సమయంలోఎలాంటి అవాంఛనీయసంఘటనలుచోటు చేసుకోకుండారైల్వే ఎస్ఐ ఎం. మహేంద్ర, బిట్రగుంటఎస్ఐభోజ్యా తమసిబ్బందితో పటిష్టబందోబస్తు ఏర్పాటుచేశారు.

## సాల్ పేట, మోచర్లలో పొలం పిలుస్తుంది

**విశాలాంధ్ర-గుడ్లూరు :** మండలంలోని సాలిపేట మోచెర్ల రైతు సేవా కేంద్రాల పరిదిలోని గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాఖ, అనుబంధ రంగాలు పొలం పిలుస్తోంది వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఈ -పంట ప్రాముఖ్యతను వివరించారు. ఈ రబీ సీజన్లో రైతులు పండించే ప్రతి పంటను తప్పనిసరిగా సంభందిత గ్రామ వ్యవసాయ/ఉద్యాన సహాయకులను సంప్రదించి ఈ - పంట చేయించుకోవాలి. దీనివలన ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పరిహారం పొందవలెనన్నా మరియు బయట మార్కెట్ ధరలు తక్కువగా ఉన్నప్పుడు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అమ్ముకోవలెనన్నా, పండించే పంటల దిగుబడిని అంచనావేసి ఎంత మేరకు ప్రభుత్వం దిగుమతి లేదా ఎగుమతి చేసుకోవలెనన్నా ఈ - పంట తప్పనిసరి కావున రైతులు ఎట్టిపరిస్థితుల్లో పంట తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచులు, నాయకులు గ్రామ వ్యవసాయ సహాయకులు షారుఖ్, శైలజ, రైతులు పాల్గొన్నారు.